www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 26 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08

# రబీ ధాన్యం సేకరణకు ముందస్తు ప్రణాళిక

## సకలం సన్నద్ధమవ్వాలి

## కలెక్టర్ చంద్ర శేఖర్



నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : 2025-26 రబీ ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అయన తన చాంబర్లో 2025-26 రబీ ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు ,రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని ..మిగతా 2లో

# నాణ్యతలో రాజీపడొద్దు

## రుచికరంగా లేకుంటే చర్యలు

## నాణ్యత ప్రమాణాలు పెంచాలి

## కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ కె హైమావతి

## ఎస్‌ఓ పైన ఆగ్రహం... యాక్షన్ తీసుకోవాలని డిఈఓకు ఆదేశం





సిద్దిపేట, జిల్లా అక్షిత ప్రతినిధి : సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేసారు. మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, అన్నం, గుడ్డు కూర, అన్ని రకాల కూరలను పరిశీలించారు. బిర్యానీ అన్నం నాణ్యత సరిగా లేదని బిర్యానీలో బిర్యానీ ఆకు లేకుండా ఎలా వండారని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటలు నాణ్యతగ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో కూరగాయలను ..మిగతా 2లో



# కాపీయింగ్‌కు తావివ్వొద్దు

## కట్టుదిట్టంగా పరీక్షలు

## మౌళిక వసతులు కల్పించాలి

## మహమ్మదాబాద్ ఇంటర్ పరీక్షా కేంద్రం పరిశీలన

## కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత.మహమ్మదాబాద్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ..మిగతా 2లో

# బ్యాంకర్లు వార్షిక రుణ లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత






**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** బ్యాంకర్లు జిల్లాకు నిర్దేశించిన వార్షిక రుణ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2025- 26 సంవత్సర 3వ త్రైమాసిక సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలలో ఇవ్వవలసిన రుణాల లక్ష్యాలను పెంపొందించాలని, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసి లక్ష్యసాధనకు కృషి చేయాలని ..మిగతా 2లో

# ప్రజలు మెచ్చే పరిపాలనను అందించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## సర్పంచుల శిక్షణా శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్,ఎస్పీ



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** ప్రజలు మీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని, ఇది మంచి అవకాశమని, ప్రజలు మెచ్చేలా ఐదు సంవత్సరాల పాటు పాలన అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సర్పంచి అనేది కేవలం పదవి కాదని ఒక బాధ్యత , కర్తవ్యం అని ఆమె తెలిపారు. గ్రామాలలో మెరుగైన పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలను ఏర్పాటు చేసి ఆదర్శ ..మిగతా 2లో

## కాపీయింగ్‌కు తావివ్వొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, హాల్ టికెట్ తనిఖీ విధానం, సీసీ కెమెరాల పనితీరు, విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షల సందర్భంగా అవకతవకలు, కాపీయింగ్ జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలను ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## నాణ్యతలో రాజీపడొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

వంట సరుకులను పరిశీలించారు. నాణ్యమైన సరుకులనే వాడాలని కాలం చెల్లిన పదార్థాలను వాడకూడదని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు చేసిన వంటకు రిజిస్టర్ రాసిన సరుకులకు అస్సలు పొంతనలేదని ఎస్ఓ పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ యాక్షన్ తీసుకోవాలని డిఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు, విద్యార్థులకు భోజనం, వసతి విషయంలో రాజి పడవద్దని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, విద్యాలయంలో మరుగుదొడ్లు చుట్టుపక్కల ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రహరీగోడ పైన సోలార్ ఫినిషింగ్ ఉండే విధంగా చూసుకోవాలని ఎస్ఓ ను ఆదేశించారు.

## బ్యాంకర్లు వార్షిక రుణ లక్ష్యాలను సాధించాలి

**మొదటి పేజీ తరువాయి...**



తెలిపారు. ప్రధానమంత్రి ముద్ర రుణాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి కేటాయించిన రుణాలు, ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం, ప్రధానమంత్రి విశ్వకర్మ వంటి ప్రభుత్వ పథకాలు, జన సురక్ష పథకాల లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి 3 వేల 23 కోట్ల రుణ లక్ష్యాలకు గాను ఇప్పటి వరకు జిల్లాలో 49 శాతంతో 1 వేయి 581 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని, లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధి కొరకు మంజూరైన నిధులను బ్యాంకులు దుర్వినియోగం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం 2026- 27 ఆర్థిక సంవత్సరానికి నాబార్డు వారు రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పథకాన్ని అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డి డి ఎం వీరభద్రుడు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డిఓ. రాములు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రితేష్ గుప్తా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం., జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ. డి., బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చే పరిపాలనను అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**

సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ఈ నెల 23 నుంచి ప్రారంభమైన మూడో విడత సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ తరగతుల శిబిరాన్ని బుధవారం కలెక్టర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి మీరంతా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. కానీ శిక్షణా తరగతుల కు చాలా మంది సర్పంచులు గైర్హాజరు కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మీరంతా ప్రజా ప్రతినిధులు.. ఇలా శిక్షణకు హాజరు కాకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఏదైనా నేర్చుకుంటేనే కదా ఐదేళ్ల పాటు ప్రజలకు ఏమైనా చేయగలుగుతారు కదా అన్నారు. కానీ జాతరలు, పండగలు అని ఇలా శిక్షణ కు గైర్హాజరు కావడం సబబు కాదు అన్నారు. జిల్లాలో నేటికి చాలా గ్రామాల్లో ముఖ్యంగా మక్తల్ నియోజక వర్గంలోని గ్రామాలలో ఇంకా బహిర్భూమికి వెళ్తున్నారనీ.. మంత్రి కూడా చాలా సందర్భాలలో తనతో చెప్పారని ఆమె గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రజలు మరుగు దొడ్లను వినియోగించుకునేలా కొత్తగా ఎన్నికైన సర్పంచులు చైతన్యం కల్పించాలన్నారు. మరుగు దొడ్లు లేని వారికి కొత్తగా నిర్మించుకునేందుకు నిధులు ఇస్తామన్నారు. అవసరమైనతే గ్రామాలలో సామూహిక మరుగుదొడ్లను నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ నెలలో మిషన్ భగీరథ అధికారులు అన్ని గ్రామాల్లో పర్యటించి తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తిస్తున్నారని, మీ గ్రామాలకు అధికారులు వచ్చారా అని ఈ



సందర్భంగా కలెక్టర్ సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాలని ఆమె సూచించారు. అలాగే గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ కోసం సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ ఏ. ఈ. వో లకు సహకారం అందించాలని అన్నారు. మీ మీ గ్రామాలలో ఇండ్లు లేని వారు ఎవరైనా ఉంటే ఎంపీడీవో లతో పేర్లు రాయిస్తే వెంటనే కొత్తగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అలాగే మార్చి 14 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని, గ్రామాలలో ఉన్న పాఠశాలల హెచ్. ఎం లకు సహకరించి విద్యార్థులను రెగ్యులర్ గా పాఠశాలకు పంపించేలా సర్పంచులు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించాలన్నారు. పాఠశాలకు రెగ్యులర్ గా రాని విద్యార్థులే పదో తరగతి లో ఫెయిల్ అవుతున్నారని ఆమె స్పష్టం చేశారు.

కొత్తగా ఎన్నికైన సర్పంచుల గ్రామాలకు చెందిన పదో తరగతి విద్యార్తులెవ్వరూ ఈ సారి పరీక్షలలో ఫెయిల్ కావొద్దని కలెక్టర్ కోరారు. శిక్షణ ను సద్వినియోగం చేసుకుని గ్రామాలలో ప్రజలు మెచ్చేలా పరిపాలన అందించాలని ఆమె పునరుద్ఘాటిస్తూ.. కొత్త సర్పంచుల గ్రామ పరిపాలనను చూడటానికి తాను గ్రామాల సందర్శన చేస్తానని కలెక్టర్ ప్రకటించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ.. దేశ జనాభాలో 2.60 లక్షల మంది సర్పంచులు ఉన్నారని, కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ తమ గ్రామాలకు పెద్ద దిక్కులా ఉండి గ్రామాభివృద్ధికి పాటు పడాలన్నారు. గ్రామాల్లో ఏమైనా అభివృద్ధి పనులు చేయాలంటే నిధులు తప్పని సరి అని, కానీ నిధుల ఖర్చు లేకుండా గ్రామాల్లో బాల్య వివాహాలను నివారించవచ్చని కుల వ్యవస్థను నిర్మూలించవచ్చనీ, మత సామరస్యాలు లేకుండా చేయవచ్చని, ఘర్షణలు లేని గ్రామాలుగా తయారు చేయవచ్చని ఆయన తెలిపారు. గ్రామాలకు ఎవరైనా అనుచిత వ్యక్తులు వస్తే వారిపై దృష్టి పెట్టాలన్నారు. వేరే వాళ్లు వచ్చి ఉంటే వాళ్ళ పేర్లు రాసుకోవాలన్నారు. గ్రామ భద్రతకు సర్పంచి కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. ఇకపై గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఒక వాల్ పోస్టర్ పెట్టి వాటిపై చైల్డ్ హెల్ప్ లైన్, గ్రామ పోలీసు అధికారి, షీ టీమ్ నంబర్ల ను రాసి పెడతాం అని ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, సీఐ శివశంకర్, ఎస్ ఐ. వెంకటేశ్వర్లు, ఆయా మండలాల ఎంపీడీవోలు, డిపివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రబీ ధాన్యం సేకరణకు ముందస్తు ప్రణాళిక

**మొదటి పేజీ తరువాయి...**

రబి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.

రబీ సీజన్‌లో ధాన్యం అంచనా ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగుల సమీకరణ, తూకం పరికరాలు, తేమ కొలిచే యంత్రాలు, మిల్లర్లతో సమన్వయం వంటి అంశాలలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు .ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా ఇబ్బంది పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగులు, హమాలీలు, లారీలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అవసరమైతే రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలని,

రైతులకు సమీపంలోనే సౌకర్యాలు కల్పించాలని, తగినన్ని గన్నీ బ్యాగులు ముందుగానే నిల్వ చేయాలని,గన్నీ బ్యాగుల కొరత రాకుండా రాష్ట్ర స్థాయి నుంచి సరఫరా కోరడం, హమాలీల కొరత లేకుండా తగిన సంఖ్యలో కార్మికులను సిద్ధంగా ఉంచడం, ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను ముందుగానే గుర్తించి ఒప్పందాలు చేసుకోవడం



ముందే పూర్తి చేయాలని చెప్పారు.తేమ శాతం ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు, టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం, అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పాడు కాకుండా చూడడం చేయాలన్నారు.

పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలన్నారు.

సమావేశానికి హాజరైన నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రైస్ మిల్లర్ల తరఫున 2025-26 రబీ సీజన్ ధాన్యం సేకరణను ప్రభుత్వానికి సహకరిస్తామని చెప్పారు .

డిఆర్ డిఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశం, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రామ్ పతి నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి బిసిఓ పద్య నాయక్ లీగల్ మెట్రోలాజికల్ అధికారులు శ్రీనివాస్, ఆర్టీవో అధికారులు, పౌర సరఫరాల ఎన్ఫోర్స్మెంట్ డీటీలు , తదితరులు ఉన్నారు.

# అసెంబ్లీని ముట్టడిస్తాం

**షాద్ నగర్ న్యాయవాదుల హెచ్చరిక**

**షాద్ నగర్ చేరుకున్న "అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్" పాదయాత్ర**

**సంఘీభావం ప్రకటించిన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వేణుగోపాలరావు, శ్రీనివాస్ రెడ్డి**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినాక న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నర్వ వేణుగోపాలరావు, గుండుబావి శ్రీనివాస్ రెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కోర్టు ఎదురుగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా శిబిరంలో వారు మాట్లాడారు. ఈనెల 9న తొమ్మిదిన అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు న్యాయవాదుల ఆధ్వర్యంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును అమలు చేయాలని ఉద్దేశంతో మహా పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. 126 కిలోమీటర్లు పూర్తిచేసుకుని అసెంబ్లీ ముట్టడి జరుగుతుందని వారు పేర్కొన్నారు. షాద్ నగర్ కు చేరుకున్న పాదయాత్ర కు వారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక న్యాయవాదులు నర్వ వేణుగోపాలరావు, గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, సబియా సుల్తానా, చెంది మహేందర్ రెడ్డి, దొడ్డి శ్రీనివాస్ తదితర న్యాయవాదులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడేందుకు న్యాయవాదులే కారణమని, రాష్ట్ర ఏర్పాటులో న్యాయవాదుల పాత్ర కీలకమని, తీరా రాష్ట్ర సిద్ధించాక తమకే రక్షణ లేకుండా పోయిందని వారు వాపోయారు. తమ పై నిత్యం దాడులు, దమనకాండ, హత్యలు జరుగుతూనే ఉన్నాయని తమకు రక్షణ కావాలని 12 ఏళ్లుగా మొరపెట్టుకున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. గత 5 ఏళ్ల క్రితం న్యాయవాదులైన వామన్ రావు దంపతులను కిరాతకంగా హత్య చేశారని, అనంతరం శ్రీనివాస్ రెడ్డి, విజయారెడ్డి, ఇజాజ్, స్వప్న, ఖదీర్ ఇలా వరుస హత్యలు జరుగుతూనే ఉన్నాయని వారు ఆందోళన చెందారు. రక్షణ చట్టం తేవాలని రెండు నెలల క్రితం ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలంపూర్ నుండి బార్ అసోసియేషన్ పాదయాత్ర చేయగా భూత్పూర్ వద్ద ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు శాసనసభ్యులు వంశీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు 10 రోజుల్లో శీతాకాలం సమావేశాల్లో రక్షణ చట్టం అసెంబ్లీలో ప్రవేశపెడతామనే హామీతో అక్కడే పాదయాత్ర విరమించామని, అయినా వంద రోజులు దాటిపోయినా ప్రభుత్వంలో స్పందన లేదని విమర్శించారు. తిరిగి భూత్పూర్ కూడలి నుండే ఛలో సెక్రటేరియట్ పిలుపుతో పాదయాత్ర కొనసాగిస్తున్నామని, ఉమ్మడి జిల్లాలోని న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని, నేడు షాద్ నగర్ చేరుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇక్కడి నుండి పాదయాత్రలో షాద్ నగర్ అధ్యక్ష, కార్యదర్శులు ఆధ్వర్యంలో పలు న్యాయవాదులు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సబియాసుల్తానా, కంచి రాజగోపాల్, చెంది మహేందర్ రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు జూనియర్ సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు..



## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

**కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్ట్సడ కామర్స్, ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు.ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15,389 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటిరోజు 400 మంది గైర్హాజరయ్యారు. 14,989 మంది పరీక్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు ఏమీ చోటు చేసుకోలేదు.

## సొంతింటి కలకు సాకారం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ పట్టణంలోని 26వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల సొంతింటి కల సాకారమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపల్‌లో 26వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంతో నిరుపేద కుటుంబాల సొంతింటి కళ సాకారం అవుతుందని తెలిపారు. పట్టణంలో గ్రామాల్లో అన్ని విధాలుగా సర్వే చేసి గ్రామసభలు పెట్టి ఇందిరమ్మ కమిటీలు, అధికారుల పర్యవేక్షణలో ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా పార్టీలకు అతీతంగా జరిగిందని, అర్హులైన పేదలకు అందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆసుపత్రి ఆకస్మికంగా

# తనిఖీ చేసిన కలెక్టర్,ఎంపీ

**మెగా టెక్స్టైల్ పార్క్, విమానాశ్రయం రానున్న నేపథ్యంలో రోగుల సంఖ్య పెరిగే అవకాశం**

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మెరుగైన వైద్య సేవలు అందించాలి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్లోని ఈఎస్ఐ ఆసుపత్రిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఆసుపత్రిలోని అవుట్‌పేషెంట్ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, మందుల సరఫరా, వైద్య సేవల పరిస్థితిని ఎంపీ స్వయంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ కారణంగా చికిత్స కోసం ఈఎస్ఐ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి సౌకర్యాలను ఇప్పటినుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈఎస్ఐ ఆసుపత్రిని తనిఖీ చేసినట్లు ఎంపీ వెల్లడించారు.

అనంతరం ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బందితో ఎంపీ, కలెక్టర్ లు సమావేశమై ఆసుపత్రి నిర్వహణ, సౌకర్యాల లోటుపాట్లు, సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వైద్యుల ఖాళీల భర్తీ, మందుల కొరత, శానిటేషన్ పరిస్థితులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రికి అవసరమైన నిధులు, వసతులు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి తక్షణమే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఎం హెచ్‌ఓ డాక్టర్ బి. సాంబశివరావు, ఆసుపత్రి సివిల్ సర్జన్స్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ అశోక్, డాక్టర్ రామచంద్ర, ఆర్ ఎం ఓ డాక్టర్ యుగేందర్ ఇతర వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేటి పడావో బేటి బచావో

**సిడిపిఓ చంద్రకళ**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి వేములపల్లి మండలం ఆమనగల్లు జడ్పీ హైస్కూల్ లో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం సిడిపిఓ చంద్రకళ ఆదేశాలతో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, గ్రామపంచాయతీ సర్పంచ్ పిల్లల సందీప్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా కూడా బాల్యవివాహాలు జరగకూడదని దానివల్ల పిల్లల్లో నష్టాలు కలుగుతాయని పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగరని 18 సంవత్సరాల నిండిన తర్వాత 21 సంవత్సరాల లోపు పెళ్లి చేసుకోవచ్చని పిల్లలకు తెలిపారు. బాగా చదువుకోవాలన్నారు. గ్రామంలో అక్రమ దత్తత పిల్లల అమ్మకాలు జరగకూడదన్నారు. తరువాత పిల్లలకు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల మీద వ్యాసరచన పోటీ నిర్వహించారు. నలుగురు పిల్లలకు బహుమతులు సర్పంచ్ సందీప్ అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, ఆలయ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, ఇన్చార్జి హెచ్ఎం ఎండీ.అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు పి.రవికుమార్, ఎ.పుల్లయ్య, ఎ.పద్మ, అంగన్వాడీ టీచర్స్ కాంతమ్మ, అనిత గ్రామస్తులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉపాధ్యాయులకు సూచించారు. చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం అడిషనల్ కలెక్టర్ సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్నందున రోజు విధిగా పాఠశాలకు రావాలని, ఉపాధ్యాయులతో సందేహాలు నివృత్తి చేసుకుంటూ పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. మోడల్ పరీక్ష జవాబు పత్రాలను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థితో మాట్లాడి వెనుకబడిన సబ్జెక్టుపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ ప్రత్యేక తరగతులకు హాజరై పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని సూచించారు. 100 శాతంమంది ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అడిషనల్ కలెక్టర్ వెంట విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి ఆనందం, ప్రధానోపాధ్యాయులు శోభారాణి పాల్గొన్నారు.

## ప్రేమ విషాదానికి దారితీసిన దురంతం..

# గంటల వ్యవధిలో ఇద్దరి ప్రాణత్యాగం

**బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిని వసంత మృతి కేసులో కొత్త కోణాలు ? పోలీసుల దర్యాప్తులో సంచలన అంశాలు**



**నిర్మల్ / బాసర, అక్షిత బ్యూరో:** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (బాసర ట్రిపుల్ ఐటీ)లో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వసంత మృతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రేమ వ్యవహారం విఫలమవడమే ఈ విషాదానికి కారణమై ఉండవచ్చని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి జిల్లా పాంగల్ మండలం అన్నారం తండాకు చెందిన వసంత, ఖిర్యా తండాకు చెందిన గణేష్ అనే యువకుడితో ఐదేళ్లుగా ప్రేమలో ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే వివాహం చేసుకోవాలని ఇద్దరూ నిర్ణయించుకున్నప్పటికీ, ఇరు కుటుంబాల్లో ఈ సంబంధానికి వ్యతిరేకత వ్యక్తమవడంతో ఇటీవల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం.

బాయ్‌ఫ్రెండ్ మృతి వార్తతో తీవ్ర మనోవేదన గత రాత్రి గణేష్‌తో ఫోన్‌లో మాట్లాడిన వసంత, అనంతరం అతడు తన ఫోన్ నంబర్‌తో పాటు వాట్సాప్‌ను బ్లాక్ చేయడంతో తీవ్ర ఆవేదనకు గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గణేష్ బలవన్మరణానికి పాల్పడ్డాడన్న వార్త విన్న గంటల వ్యవధిలోనే వసంత కూడా ఆత్మహత్య చేసుకుందని సమాచారం. ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లోని యమునా గర్ల్స్ హాస్టల్‌లో ఉంటున్న వసంత మంగళవారం ఉదయం హాస్టల్ గదిలో ఉరివేసుకుని కనిపించడంతో కళాశాల వర్గాల్లో కలకలం రేగింది.

**గాయాలపై అనుమానాలు ? అన్ని కోణాల్లో విచారణ**

వసంత చేతిపై, గొంతుపై గాయాలు ఉన్నట్లు సమాచారం. ఉరివేసుకునే ముందు ఆమె స్వయంగా గాయపరుచుకుందా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే అంశాలపై పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టారు. గత రాత్రి వచ్చిన ఫోన్ కాల్ ఎవరిది? ఆ కాల్ అనంతరం ఏం జరిగింది? వంటి అంశాలు విచారణలో కీలకంగా మారాయి.

సంఘటనపై బాసర పోలీసులు కేసు నమోదు చేసి ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వసంత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. గణేష్ మృతదేహాన్ని హైదరాబాద్ నుండి అతని స్వగ్రామమైన ఖిర్యా తండాకు తరలించినట్లు తెలిసింది. ఈ ప్రేమజంట విషాదాంతం స్థానికంగా తీవ్రగ్భ్రాంతిని కలిగించింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ వెంకన్న**





**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ నందు ట్రాఫిక్ సిఐ పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ సెకండ్ ఫేస్ ‘అరెవ్ అండ్ అలైవ్ ‘ప్రోగ్రాం యొక్క ప్రాముఖ్యతను, డిఫెన్స్ డ్రైవింగ్ గురించి ఆటో?డ్రైవర్స్,వాహనదారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేశారు.డిఫెన్స్ డ్రైవింగ్ యొక్క ప్రాముఖ్యతను, హెల్మెట్ యొక్క ఆవశ్యకతను వివరించారు. ప్రతి ఒక్కరు 18 సంవత్సరములు దాటిన వారు లైసెన్స్ విధిగా తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు.

కార్యక్రమం లో ఎస్ఐలు శ్రవణ్ కుమార్, సంపత్, ట్రాఫిక్ సిబ్బందితోపాటు వాహనదారులు, ఆటో డ్రైవర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించాలని సూచించిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్






**వికారాబాద్.అక్షిత బ్యూరో:** బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బ్యాంకర్లు ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థిక ఎదుగుదలకు గాను సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకు లింకేజీ రుణాలుగాను నూతనంగా ఏర్పడే మహిళా సంఘాలకు వివిధ బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించాలని డిఆర్డిఏ, మెప్మా అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి శ్రావ్య, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హర్ష రఘురాం, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవి కుమార్, అడిషనల్ డిఆర్డిఓ (సేర్ఫ్) కె నరసింహులు, వివిధ బ్యాంకర్లు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యంతో పాడుబడుతున్న ఇండ్లు

**మంత్రి ఇలాకాలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ ఎప్పుడో!!**

**సంవత్సరాలు గడిచినా ఫలితం శూన్యం!!**

**సొంత ఇల్లు లేని పేదలు ఎదురుచూపులు!!**

**అసాంఘిక,మందు బాబులకు అడ్డాగా మారిన గృహ పథకం!!**





**నార్కట్ పల్లి,అక్షిత న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ (2బిహేచ్ కే) గృహ పథకం సొంత ఇల్లు లేని పేదల కోసం రూపొందించిన 100% సబ్సిడీ పథకం. ఇది 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో, రెండు బెడ్ రూమ్ లు,హాల్,కిచెన్ తో కూడిన ఇండ్లను లబ్ధిదారులకు ఉచితంగా ఇల్లు అందించే పథకం. 2018 సంవత్సరంలో డబుల్ బెడ్ రూం ఇండ్లకు శంఖుస్థాపన చేశారు.తెలంగాణ రాష్ట్ర నివాసి అయి ఉండి , సొంత ఇల్లు ఉండకుండా, పేదరిక రేఖకు దిగువన ఉండాలి. ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రత్యేక కోటా ఉంది. బిఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాలలో ఈ పథకం కింద నక్కలపల్లి, బ్రాహ్మణ వెల్లంల , ఔరవాణి గ్రామాలకు డబల్ బెడ్రూం ఇల్లు నిర్మించారు. నక్కలపల్లి గ్రామంలో మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లు గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేశారు. గత 2025 సంవత్సరంలో మౌళిక వసతుల కల్పన కొరకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంఖుస్థాపన చేసి కూడా సంవత్సరం దాటి పోయింది. మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ,రోడ్ల భవనాలు శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి బ్రాహ్మణ వెల్లంల స్వంత గ్రామంలో 156 ఇండ్లు అదేవిధంగా మంత్రి ప్రక్క గ్రామం అయిన జౌరవాణిలో 80 డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించారు. ఇప్పటికే 12 సంవత్సరాలు దాటిన లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. పేదల సొంతింటి కల కేవలం ఓటు బ్యాంకు పావుగా మారుతుంది. కోట్ల ప్రజాధనంతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్లు పాలకుల నిర్లక్ష్యంతో పాడుబడుతున్నాయి. ఇళ్లపైకి చెట్ల తీగలు, మట్టి ,డ్రైనేజీ వ్యవస్థ కూలిపోవడం,కిటికీ అద్దాలు పగిలి ఉండడం ,డోర్లు పగిలి ఉన్నాయి. ఇదే అదనుగా పోకిరీలు మందు బాబులకు అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగ పడుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. పైకి చూడటానికి కోటాల ఉన్నా నివసించడానికి వీల్లేని పరిస్థితి నెలకొంది. లబ్ధిదారులకు ఇండ్లు అందకా శిధిలావస్థకు చేరుతున్నాయి. ప్రభుత్వాలు మారిన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఇప్పటికైనా ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మౌలిక వసతులను కల్పించి సాధ్యమైనంతవరకు త్వరగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరుతున్నారు.





## ముధ్గల్ ప్రభుత్వ మోడల్ బాంబూ ఫారంలో 26న వెదురు కర్రల బహిరంగ వేలం

**నిర్మల్, అక్షిత బ్యూరో ఫిబ్రవరి 25:** తెలంగాణా ప్రభుత్వం ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ మోడల్ బాంబూ ఫారం, ముధ్గల్ ముద్దుల మండలం నిర్మల్ జిల్లాలో వెదురు తోట పంటకు సంబంధించిన బహిరంగ వేలం ఈ నెల 26వ తేదీ ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖాధికారి తెలిపారు.

ఇప్పటికే జనవరి 21న నిర్వహించిన వేలంలో సరైన ధర రాకపోవడంతో ఆ వేలాన్ని రద్దు చేసి, తిరిగి ఈ నెల 26న జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖాధికారి మరియు కమిటీ సభ్యుల సమక్షంలో వేలం పాట నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5,000/- ధరావత్తు చెల్లించి నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. బహిరంగ వేలం విధానంలోనే బిడ్‌లు








స్వీకరించబడతాయి. అత్యధిక పైకం బిడ్ పెట్టిన వారికి మాత్రమే వేలం హక్కు కల్పించబడుతుంది. వేలంలో గెలిచిన వారు మొత్తం పాట మొత్తంలో సగం మొత్తాన్ని వెంటనే నగదుగా చెల్లించాలి. చెల్లించని పక్షంలో వారి బిడ్ రద్దు చేసి, తదుపరి అర్హత గల బిడ్డర్‌కు అవకాశం ఇవ్వబడుతుంది. అటువంటి పరిస్థితిలో మొదటి బిడ్డర్ చెల్లించిన డిపాజిట్ తిరిగి ఇవ్వబడదు. మిగిలిన మొత్తం సొమ్మును మార్చి 6, 2026 లోపు చెల్లించాల్సి ఉంటుంది. పూర్తి చెల్లింపు అనంతరం మాత్రమే వెదురు పంట కోతకు అనుమతి ఇవ్వబడుతుంది. గడువులోగా చెల్లింపులు చేయని యెడల వేలం రద్దు చేసి, ఇప్పటివరకు చెల్లించిన మొత్తాన్ని జప్తు చేసే అధికారము జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖాధికారికి ఉంటుంది.

వేలం కాలంలో వెదురు చెట్లకు ఎటువంటి నష్టం కలిగినా, ఆ నష్టాన్ని శాఖ నిర్ణయించిన మేరకు పాటదారుడు భరించాల్సి ఉంటుంది. అవసరమైతే వేలం నిర్ధారణ అనంతరం కూడా శాఖాధికారికి వేలం రద్దు చేసే పూర్తి అధికారాలు కలవని అధికార వర్గాలు స్పష్టం చేశాయి.

ఈ వేలం ప్రకటన ప్రతులను సంబంధిత శాఖలైన హైదరాబాద్‌లోని హార్టీకల్చర్ జాయింట్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ మరియు కమిటీ సభ్యులకు సమాచారార్థం పంపినట్లు వెల్లడించారు. వేలంలో ఆసక్తి గల వ్యాపారులు, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ విజ్ఞప్తి చేసింది.

## ప్రజల నీటి కష్టాలు తీర్చడానికి బోరు వెయ్యడం

**గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల కేంద్రంలోని 13 వార్డులో గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ శ్రీమతి పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య ఆధ్వర్యంలో ప్రజల నీటి కష్టాలు తీర్చడానికి బోరు వెయ్యడం జరిగింది. ఇకనుంచి రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని బోరు వేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ సర్పంచ్ నాయకపు వీరస్వామి .వార్డు సభ్యులు ప్యారం శైలేశ్వరి . ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రముఖులు ప్యారం శేఖర్,జట్పట్ పెంటయ్య, జట్పట్ నరసింహ, బునాద్రి నిరేష్ , బునాద్రి కార్తీక్, వెంకటేశ్వర్లు, బునాద్రి రాంపాండు, మసన శ్రీనివాసులు, మంగలి రాఘువులు

వార్డు అభివృద్ధికి మరియు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ కి, వార్డు మెంబర్ శైలేశ్వరి మరియు సహకరించిన కాంగ్రెస్ నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

## బిసిలపై అగ్ర కుల దురహంకార దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు సతీష్**



**నాంపల్లి, అక్షిత న్యూస్:** అగ్రకుల దురహంకారానికి బలైన పసి పాప బిసి కులస్థులైన రజకులపై అగ్ర కుల దురహంకార దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మూడు రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలోని ప్రవేశించారనే నెపంతో కుల దురహంకారంతో అదే గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి,రెడ్డి కులస్తులంతా ఆస్లీల భాషలో బండ బూతులు తిడుతూ అతి భయంకరంగా వారిపై దాడి చేయడంతో పాటు రెండు నెలల పసిబిడ్డ ని కాలితో తన్ని చంపారు. వెంటనే నిందితులపై మర్డర్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అలాగే బాధిత కుటుంబానికి అగ్ర కుల దురహంకారులతో ప్రాణభయం ఉండటంతో జిల్లా ఎస్పీ కలెక్టర్ వారికి తగిన భద్రత కల్పించాలని మరియు తగు నష్టపరిహారం చెల్లించి అగ్ర కుల దురహంకారుల చేతిలో గాయపడిన వారికి తక్షణమే వైద్య సదుపాయం కల్పించాలని నాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

### సీఎం తక్షణమే స్పందించి ఎవరికీ మద్దతు పలుకుతారో తేల్చాలి

### పోలీసులు నేరస్తుల పక్షం కాకుండా బాధితుల పక్షాన నిలిచేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలి


### బహుజన చాకలి ఐలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రావుల సుదర్శన్




**వరంగల్, అక్షిత బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తులపై జరిగిన దాడిని ఖండిస్తూ బహుజన చాకలి ఐలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు రావుల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ కూడా దేవాలయంలో దేవుళ్లను దర్శనం చేసుకునే క్రమంలో ఇలాంటి దుర్మార్గపు సంఘటనలు జరగలేదని ఇంత క్రూరమైన మనుషులు తెలంగాణ రాష్ట్రంలో ఉండడం ఇంత దారుణమైన స్థితిలో ఉన్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం ముఖ్యమంత్రి ఊకదంపుడు ఉపన్యాసాలకు తార్కానంగా నిలుస్తుందని బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి ఇతర పార్టీల పెద్దలకు ఈ సమస్యను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ సంఘటన జరిగి ఆరు రోజులు గడుస్తున్న నిందితులను పూర్తిస్థాయిలో అరెస్టు చేసి జైలుకు పంపడంలో పోలీసు యంత్రాంగం ఇంత నిర్లక్షతగా వ్యవహరించడం బాధితులపైనే దురుసుగా ప్రవర్తించడం అరెస్టు చేయవలసిన నిందితులను కోర్టు ఆదేశాలకు ఎదురు చూశామని చెప్పడం విడ్డూరంగా ఉన్నదని అన్ని సంఘటనల్లో కూడా పోలీసులు ఈ విధమైన న్యాయస్థానాల అనుమతుల కోసం ఎదురు చూస్తున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని తమ రెడ్డి సామాజిక వర్గానికి పేద వర్గాల పైన దాడులు చేస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిసేలా ఈ సంఘటన గుర్తు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన చాకలి ఐలమ్మ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు పారుపల్లి రవికుమార్ సుంకరి రవి రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుండి మంజూరైన ఇల్లు తిరిగి క్యాన్సల్

### బాధితులకి న్యాయం చేయండి



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలోని బల్మూరు ముత్యాలు , ఈదన్న చెంచు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది . ప్రభుత్వ అధికారులు వచ్చిన దానిని క్యాన్సల్ చేయడం జరిగింది .బల్మూరు ముత్యాలు చాలా బీదవాడు. అతనికి ప్రభుత్వ నుండి ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల నాకు వచ్చిన ఇల్లు క్యాన్సల్ కావడం జరిగింది నాకు ఇల్లు లేనందున ఇల్లు ఇప్పించగలరని కోరుతున్నాను

# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించం

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** బుధవారం కలెక్టరేట్లో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర బాధితులను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ పరామర్శించారు.

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత అధికారులపై తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ హెచ్చరించారు.

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని స్టేట్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఘటనకు సంబంధించిన పూర్వాపరాలు, కేసు నమోదు ప్రక్రియ, బాధ్యులపై తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సహాయం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనిక కుటుంబ సభ్యులతో ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అన్ని విధాలుగా హామీ ఉంటామని, నిందితులకు కఠిన శిక్షలు అమలు జరిగే వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ బాధ్యతల పక్షాన నిలుస్తుందని, బాధితులకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, అలాగే దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం





జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ...షెడ్యూల్డ్ చస్తైస్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ప్రివెన్షన్ అఫ్ అట్రాసిటీస్) ఆక్ట్,, 1989 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. సమాజంలో సమానత్వం, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఎస్సీ, ఎస్టీల హక్కులను రక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

కుమ్మెర ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ తో మాట్లాడి బాధ్యతలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, కుమ్మెర కేసును త్వరగా పరిష్కరించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, బాధ్యతలకు సత్వర న్యాయం అందించే దిశగా ఎస్సీ ఎస్టీ కమిషన్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

కుమ్మెర బాధితులకు తక్షణ ఖర్చుల నిమిత్తం గణేష్, మౌనికలకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అలాగే వచ్చే మూడు నెలల పాటు వారికి నిత్యవసర సరుకులు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ కేసు బుక్ చేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు. బాధ్యులు కుమ్మర గ్రామంలో వెళ్లడానికి ప్రాణహాని ఉంటుందని వారు భయంతో ఉన్నారని, నాగర్ కర్నూల్ లోని డబల్ బెడ్ రూమ్ ఏర్పాటు చేసి గణేష్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

పోలీసులు పోలీస్ స్టేషన్కు ఏదైనా సమస్యపై వచ్చే ఎస్సీ, ఎస్టీ బాధితులకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తూ, వారికి సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని,  వారి ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, ఆలస్యం లేకుండా కేసులు నమోదు చేసి, చట్టపరమైన విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారికి భద్రతాభావం కల్పించడం పోలీసుల ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో  రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు వివిధ సంఘాల కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు



### వరంగల్,సిపి

### బాల్య వివాహాల అవగాహనకై ప్రచార రథం ప్రారంభం

### చిన్నారుల బాల్యాన్ని పరిరక్షించుకుందాం

**వరంగల్, అక్షిత బ్యూరో:** బాల్యవివాహాలను చేసిన ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ షేర్ ఎన్టీవో మరియు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార రథాన్ని వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.

బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం అడిషనల్ డి సి పి  రవి, ఏ. హెచ్. టి. యూ ఇన్స్ స్పెక్టర్ శ్యామ్ సుందర్, ఎస్.ఐ సుధాకర్, శిరీష, జ్యానేశ్వరి, జమున, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ఫణిగిరి శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఈనెల 26 నుంచి వచ్చేనెల 10 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు**

**భక్తులకు సమగ్ర సదుపాయాలు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు**

**పుష్పాలంకరణలతో విద్యుత్ దీపాలతో శోభాయామానమైన ఆలయ ప్రాంగణం**

**ప్రతిరోజు ప్రత్యేక పూజలు వాహన సేవలు హోమాలు సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్న ఎమ్మెల్యే**

**ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్**

**నాగారం అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన దైవ క్షేత్రం శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించబడుతున్న బ్రహ్మోత్సవ వేడుకలకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు ఆయన నివాసం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈరోజు 26వ తేదీ నుండి వచ్చేనెల 10వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సమగ్ర ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణం పుష్పాలంకరణలతో, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా ముస్తాబవుతూ భక్తులను ఆహ్లాదపరుస్తోంది, ప్రతిరోజు ప్రత్యేక పూజలు, వాహన సేవలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించబడింది. ఆలయ ఉత్సవాల ప్రాముఖ్యత, చారిత్రాత్మక వైభవం, భక్తుల విశ్వాసం గురించి ఎమ్మెల్యేకు వివరించారు. వచ్చే నెల రెండవ తేదీన జరగబోయే శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ తరఫున ఎమ్మెల్యే ను ఆహ్వానించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మందుల సామేలు తప్పకుండా హాజరవుతానని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, భద్రత తదితర సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆలయ చైర్మన్ వెల్లడించారు. వివిధ గ్రామాల నుండి, సమీప మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున స్వచ్ఛంద సేవ బృందాలను కూడా నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఫిర్యాదులపై స్పందించాలి

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్, అక్షిత బ్యూరో :** మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. లైంగిక వేధింపుల నిర్మూలన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కేంద్రం ద్వారా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం 2013 పై అవగాహన







కార్యక్రమం నిర్వహించారు. ఇందులో లోకల్ కమిటీ మెంబర్ రాజా రెడ్డి ఈ చట్టంపై అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. లైంగిక వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఫిర్యాదులకు సంబంధించిన అంశంపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై మాట్లాడారు. జిల్లాలో మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు.ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేసి, మహిళల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. నోడల్ అధికారులు చట్టం గురించి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పసిపాప ప్రాణం తీసిన 8 మంది దుర్మార్గులను ఉరితీయాలి

**బహుజన ప్రజాశక్తి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ ఇటిక రాణి**



**కల్వకుర్తి అక్షిత న్యూస్:** రెడ్డి నీ రక్తం డీఎన్ఏ ,టెస్టులో నీవు రెడ్డి కూల మని తేలితే మేము మీ కులం గురించి జీవితంలో ఎప్పుడు కూడా మేము ప్రశ్నించము బహుజన ప్రజాశక్తి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి ఇటిక రాణి మేడం మాట్లాడుతూ ఈ దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు నడుస్తున్న ఇప్పటికీ ఈ కుల వివక్ష అనేది రోజురోజుకు పెరిగిపోతుంది కానీ తగ్గడం లేదు కొంత మంది మహానుభావులు చెప్పినట్టుగా మనందరం కలిసి ఉండాలి కలిసి తినాలి కలిసి పని చేయాలని చెప్తారు కానీ ఒక గుడి దగ్గరకు వెళ్ళినప్పుడు మాత్రం కులం,కనిపిస్తుంది మీకు నీ జాతికి మా వాళ్లు పని చేసినప్పుడు, కులం, కనిపించలేదా రెడ్డి,మనము, అందరము ,ఒకటే రక్తానికి ,చెందిన వాళ్ళ మంటారు కానీ, మీ నిజ స్వరూపము ఇప్పుడిప్పుడే బయటపడుతుంది పోలీసు వారు తక్షణమే దుండగులను 8 మందికి ముగ్గురిని మాత్రమే అరెస్టు చేశారు మిగతా 5 మందిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కో ఇన్చార్జి ఆర్ జి గోపి కల్వకుర్తి ఇన్చార్జి చందు మరియు తాడూరు మండలం బండారి అనిత అచ్చంపేట ఇన్చార్జి గుడెల్లి శివాని తదితరులు పాల్గొనడం జరిగింది

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణ పేట అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి.ఈ పరీక్షలకు నిర్వహణ కు గాను అధికారులు జిల్లాలో మొత్తం 15 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.బుధవారం కలెక్టర్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్ మార్గంలోని వేద సరస్వతి జూనియర్ కళాశాల

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి ఎంతమంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని?, ఎంతమంది గైర్హాజరు అయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపల్ నడిమింటి శేషమ్మ ను అడిగి తెలుసుకున్నారు. తొలి రోజు ఎవరైనా 9:05 నిముషాల తర్వాత కేంద్రానికి వచ్చారా ? అని ప్రశ్నించగా ఎవరూ రాలేదని అందరూ నిర్ణీత సమయంలోనే వచ్చారని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించారా? లేదా? సీసీ కెమోరాలను ఏర్పాటు చేశారా? ఎన్ని కెమోరాలను అమర్చారని అడిగి తెలుసుకున్నారు.

తర్వాత కేంద్రంలోని గదులకు వెళ్ళి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల రాం సాగర్‌లో కొలువుతీరిన సరస్వతి మాత



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** ప్రాథమిక పాఠశాల రాంసాగర్ నందు బుధవారం రోజున గవర్నమెంట్ ప్లీడర్ ఎండి రఫీఉద్దీన్ సహకారంతో పాఠశాలలో సరస్వతి మాత విగ్రహ ఏర్పాటు చేయడం జరిగింది. దీని అనంతరం తను మాట్లాడుతూ సరస్వతీ దేవి జ్ఞానం,సంగీతం కళలు మరియు విద్యకు అధిదేవత. తెల్లని వస్త్రాలు హంస వాహనం, వీణ, పుస్తకం వేదాలు మరియు జపమాలతో దర్శనమిచ్చే ఈమె విగ్రహం, నిర్మలమైన, జ్ఞానోదయమైన, పవిత్రమైన జీవితాన్ని సూచిస్తుంది. ఈమె సృష్ట్యాకర్తయిన బ్రహ్మ దేవుని శక్తిగా,సత్యం మరియు వివేకానికి ప్రతిరూపంగా భావించబడుతుంది.

**సరస్వతీ దేవి విగ్రహం - ప్రతీకాత్మకత:**తెల్లని వస్త్రాలు

**కమలం:** స్వచ్ఛత, సత్యం మరియు జ్ఞానానికి ప్రతీక.

**వీణ:** కళలు, సంగీతం మరియు జ్ఞానాన్ని సూచిస్తుంది.

**పుస్తకం వేదాలు:** విశ్వ జ్ఞానం మరియు అభ్యాసాన్ని సూచిస్తుంది.

**జపమాల:** ధ్యానం, భక్తి మరియు ఆధ్యాత్మిక చింతనను సూచిస్తుంది.హంస వాహనం మంచి మరియు చెడులను, సత్యాసత్యాలను వేరు చేయగల వివేకానికి ప్రతీక.నెమలి జ్ఞానోదయం మరియు అజ్ఞానాన్ని తొలగించే శక్తికి ప్రతీక.

**ముఖ్యమైన సరస్వతి విగ్రహాలు**

9వ శతాబ్దపు విగ్రహం రాజస్థాన్‌లో లభ్యమైన ప్రాచీన తెల్లరాతి సరస్వతీ విగ్రహం ప్రసిద్ధి.బాసర జ్ఞాన సరస్వతి తెలంగాణలోని బాసరలో వ్యాస మహర్షి ప్రతిష్ఠించిన జ్ఞాన సరస్వతి విగ్రహం చాలా ప్రసిద్ధి. రాష్ట్రకూట శైలి తెలంగాణలో రాష్ట్రకూట శైలికి చెందిన పురాతన సరస్వతీ విగ్రహాలు కూడా గుర్తించబడ్డాయి. సరస్వతీ దేవిని పూజించడం వల్ల విద్యార్థులు,కళాకారులు విద్యా, ఉద్యోగ,కళా రంగాలలో ఉన్నత స్థానాలను సాధిస్తారని నమ్మకం తాను అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఒంఖఅ చైర్మన్ తాడూరి శోభ మల్లేశంశెట్టిపల్లి రాధిక-సత్తి రెడ్డి,తాడూరి రవీందర్,గ్రామ పెద్దలు,యువకులు,మహిళా సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మహిళలు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంక నరేష్, ఉపాధ్యాయులు మంగ సమక్షంలో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగింది.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోండి





**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** రాష్ట్రంలోని హకీంపేట కరీంనగర్ ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లోని నాలుగో తరగతిలో ప్రవేశాల కోసం ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డీ వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి తెలిపారు.

ఇందుకోసం ఈనెల 26 నుంచి వచ్చే నెల నాలుగవ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో వచ్చేనెల 13 నుంచి 17 వరకు ఎంపికలు చేపడతారన్నారు. ఆధార్ కార్డు ప్రస్తుత పాఠశాలకు సంబంధించిన విద్య ధ్రువ పత్రం జన్మదిన కుల ధ్రువీకరణ పత్రం మూడవ తరగతి ప్రగతి పత్రం ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**వెల్జాల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల**

**గ్రామ సర్పంచ్ వి రాములమ్మ**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని వెల్జాల్ సెక్టార్ సూపర్వైజర్ తిరుమల ఆధ్వర్యంలో వెల్జాల్ (3) అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ తిరుమల మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం, ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మరియు 3, నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఆధార్ కార్డు తీయించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సుప్రవైజర్ తిరుమల, గ్రామ సర్పంచ్ వి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి, వార్డు సభ్యులు ఎండి సుభాన్, నాయకులు వారణాసి వెంకటేష్ ఏఎన్ఎం సువర్ణ,అంగన్వాడీ టీచర్, నస్రీన్ బేగం, ఆయా లక్ష్మమ్మ, ఆశా వర్కర్ సరస్వతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు కృషి

**వార్డు పరిశీలిస్తున్న గజ్వేల్ ప్రెగ్నాపూర్ మున్సిపల్ చైర్మన్**

**తక్షణమే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ హామీ**



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 1వ వార్డులో నెలకొన్న మురికి కాలువల సమస్యలను మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్, స్థానిక కౌన్సిలర్ మమతా పోచయ్య తో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డులోని పలు వీధుల్లో పర్యటించిన సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్థానికుల విన్నపం మేరకు చైర్‌పర్సన్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది వెంటనే మురికి కాలువలను శుభ్రం చేసే పనులను ప్రారంభించారు. వార్డులో ఉన్న డ్రైనేజీ సంబంధిత చిన్నపాటి మరమ్మతులను త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. వార్డులో ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు బాకీ స్వామి, నీరుడి స్వామి, పొన్నాల కుమార్, పాములపర్తి స్వామి, ఎర్రవల్లి రాజు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్ స్కీమ్‌కు... కాకర్లపల్లి విద్యార్థుల ఎంపిక

**జిల్లాలోనే అత్యధికంగా 12 మందికి అవకాశం**

**అభినందించిన ఎంఈఓ, ఉపాధ్యాయులు**




**సత్తుపల్లి , అక్షిత న్యూస్:** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ (ఎన్.ఎం.ఎంఎస్) కు ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులుఎంపికయ్యారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండల ఎంఈఓ రాజేశ్వరరావు (కాకర్లపల్లి హై స్కూల్ హెడ్మాస్టర్) మరియు ఉపాధ్యాయులు ఆ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ...ఇది భారత ప్రభుత్వము ప్రారంభించిన పథకం. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు సహాయం చేయడం దీని ప్రధాన లక్ష్యం అన్నారు. ఆర్థికంగా వెనకబడినపేద విద్యార్థులకు సంవత్సరానికి రూ 12 వేల వరకు స్కాలర్‌షిప్ అందిస్తుంది. ఇది వారి చదువును కొనసాగించడానికిసహాయపడుతుందన్నారు .

**చదువు కొనసాగింపు...**

8వ తరగతి తర్వాత చదువు మానేయకుండా ప్రతిభకు ప్రోత్సాహంలో భాగంగా మెరిట్ విద్యార్థులను గుర్తించి ఉన్నత విద్యకు బలం చేకూరుస్తుందన్నారు. 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు .

**12 మంది ఎంపిక**

తమ పాఠశాల విద్యార్థులు ఖమ్మం జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. వారికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులు సత్యనారాయణ , మురళీ , రమేష్ లకు అభినందలు తెలిపారు.